TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 62 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.25.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## నిందితుల ప్రాసిక్యూషన్‌కు ఓకే




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో హెచ్ఎండీఏ మాజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ప్రస్తుత సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ప్రాసిక్యూట్ చేయటానికి ఏసీబీకి ప్రభుత్వం అనుమతిని ఇస్తూ ఉత్వర్వులు జారీ చేసింది. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, అప్పటి మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి కేటీఆర్‌ను ప్రాసిక్యూట్ చేయటానికి గవర్నర్ అనుమతి కోసం ఏసీబీ ఎదురు చూస్తున్నది. బీఆర్ఎస్ హయాంలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌కు సంబంధించి విదేశీ కంపెనీ ఎఫ్ఈఓకు రూ.55 కోట్లను నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారనే ఆరోపణలను కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఈ కేసును దర్యాప్తు చేస్తోన్న ఏసీబీ అధికారులు ఇప్పటికే పైముగ్గురిని క్షుణ్ణంగా విచారించారు. అంతేగాక ఒకపక్క క్యాబినేట్ అనుమతి లేకుండా, మరోపక్క ఆర్బీఐ నుంచి కూడా అనుమతిని పొందకుండా కార్ రేసింగ్ నిర్వహణ కోసం భారీ మొత్తంలో డబ్బులను విదేశీ మారక ద్రవ్యం రూపంలో ఎఫ్ఈఓ కంపెనీకి బదలాయింపు చేసినట్టు ఏసీబీ తన దర్యాప్తులో తేల్చింది. ఈ కేసులో నిందితులైన పై ముగ్గురిని ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతినివ్వాలంటూ ఏసీబీ.. విజిలెన్స్ కమిషన్‌కు నివేదికను కూడా పంపించింది. దీనిపై క్షుణ్ణంగా పరిశీలన జరిపిన విజిలెన్స్ కమిషన్.. వీరిని ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతివ్వాల్సిందిగా సిఫారసు చేస్తూ ప్రభుత్వానికి ఫైల్‌ను పంపించింది.

కాగా కేటీఆర్ ప్రజాప్రతినిధి కావటం వల్ల ఆయనను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతి కోసం గవర్నర్‌కు ఫైల్‌ను పంపించిన రాష్ట్ర ప్రభుత్వం.. మరోవైపు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను ప్రాసిక్యూట్ చేయటానికి అవసరమైన అనుమతిని ఏసీబీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో కోర్టులో ఈ కేసుకు సంబంధించి అవసరమైన చార్జిషీట్‌ను ఏసీబీ అధికారులు త్వరలో దాఖలు చేయనున్నట్టు తెలిసింది.

## తెలంగాణ గ్రూప్-1 తుది ఫలితాలు విడుదల




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ గ్రూప్-1 ఫలితాలు విడుదలయ్యాయి. ఎంపికైన అభ్య ర్థుల తుది జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేసింది. గ్రూప్ 1 అంశంపై ఇప్పటికే కోర్టులో విచా రణ జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా గ్రూప్-1 నియామకాలు కొనసాగించవచ్చని హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేయడంతో టీజీపీఎస్సీ ఫలితాలను విడుదల చేసింది. ఒక పోస్టు ఫలితాన్ని మాత్రం పెండింగ్‌లో పెట్టింది. గ్రూప్-1 ఫలితాల్లో లక్ష్మీదీపిక తొలి ర్యాంకు సాధించింది. మొత్తం 563 పోస్టులకు గాను 562 పోస్టులకు ఫలితాలు ప్రకటించింది. ఒక్క ఫలితాన్ని నిలిపేశారు

## జీవో కోసం ఎదురుచూపులు




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం వడివడిగా సన్నద్ధమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ జీవో జారీ చేసిన వెంటనే ముందుకెళ్లాలనే ఆలోచనలతో అన్నింటినీ సిద్ధం చేసుకుంటున్నది. అయితే, ప్రభుత్వం నుంచి జీవో ఎప్పుడు విడుదలవుతుందనే దానిపైనే స్పష్టత రావాల్సి ఉంది. ఈ విషయంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండాలంటే ఎలా ముందుకెళ్లాలనే విషయంలో రాష్ట్ర సర్కారు తర్జనభర్జన పడుతున్నది. మరోవైపు ఎన్నికల అధికారులు జడ్పీటీసీ, జడ్పీ చైర్మెన్, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ప్రక్రియను ఖరారు చేశారు. అందుకు సంబంధించిన వివరాలను కలెక్టర్లు ప్రభుత్వానికి అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రిజర్వేషన్ల వివరాలను గోప్యంగా ఉంచారు. బీసీ కులగణన సర్వే ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేసినట్టు తెలిసింది. మహిళా రిజర్వేషన్ల కోసం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ నిర్వహించనున్నారు. రిజర్వేషన్ల శాతంపై జీవో జారీ చేశాకే వాటి వివరాలను ప్రభుత్వం ప్రకటించనున్నది. రాష్ట్రంలో 5773 ఎంపీటీసీ స్థానాలు, 566 జెడ్పీటీసీ స్థానాలు, 566 ఎంపీటీసీ స్థానాలున్నాయి. 31 జడ్పీ స్థానాలు, గ్రామపంచాయతీలు 12,777, వార్డులు 1,12,694 ఉన్నాయి. అందులో 2450 ఎంపీటీసీ స్థానాలు, 238 ఎంపీపీ, 238 జెడ్పీటీసీ స్థానాలు, 5363 గ్రామపంచాయతీలు, 47270 వరకు వార్డు స్థానాలు బీసీలకు కేటాయించినట్లు సమాచారం. అయితే, ప్రభుత్వం మాత్రం దీన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.

## ‘నీలోఫర్’పై విచారణ..!




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: నీలోఫర్ ఆస్పత్రిలో పరికరాల కొనుగోళ్లు.. నిధుల గోల్‌మాల్‌పై విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా చేపట్టే కొనుగోళ్లన్నీ టెండర్ల ద్వారానే చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తూ అధికారులను ఆదేశించారు. మంగళవారం జరిగిన ఆస్పత్రి డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. హిందూస్తాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్ఎల్) సీఎస్ఆర్ కింద కేటాయించిన రూ.20 కోట్లను ఖర్చు చేసిన తీరుపై ఆడిట్ నిర్వహించాలని, భవిష్యత్‌లో పరికరాల కొనుగోళ్లన్నీ టీజీఎస్ఎంఐడీసీ ద్వారానే చేపట్టాలని ఆదేశించినట్టు తెలిసింది.

యంత్రాలు, పరికరాల కొనుగోలులో అవకతవకలు

నీలోఫర్‌లో వైద్య పరికరాలు, దోబీఘాట్ యంత్రాల కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్టు సర్కార్ గుర్తించింది. గతంలో ఇక్కడ కీలక బాధ్యతలు నిర్వహించిన ఓ అధికారి అంతా తానై వ్యవహరించి నిధులు పక్కదారి పట్టించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై వైద్య, ఆరోగ్యశాఖ విచారణకు ఆదేశించినట్టు సమాచారం. నీలోఫర్‌లో అదనపు భవనం, ముఖ్యమైన పరికరాల కొనుగోలు కోసం ప్రభుత్వరంగ సంస్థ అయిన హెచ్ఎల్ గతంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ (సీఎస్ఆర్) కింద రూ.20 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ నిధులతో ప్రస్తుతం ఓపీ భవనం పక్కన రూ.10 కోట్లతో కొత్త భవనం నిర్మిస్తున్నారు. మరో రూ.10 కోట్లతో వైద్య పరికరాలు, ఇతర మౌలిక వసతులకు వినియోగించాల్సి ఉంది. నిబంధనల ప్రకారం తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఐఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ఈ పరికరాలను కొనుగోలు చేయాల్సి ఉంది. కానీ ఆ సదరు అధికారి అత్యవసర పద్దు కింద ఈ నిధుల నుంచి పరికరాల కొనుగోలుకు శ్రీకారం చుట్టారు.

నిబంధనలు బేఖాతర్

మొదట ఆస్పత్రిలోని దోబీ ఘాట్‌లో ఉన్న యంత్రాలను మార్చాలని నిర్ణయించి ఓ ప్రయివేటు సంస్థకు ఆ పనులను ఏకపక్షంగా అప్పగించినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో 60 కిలోలు, 100 కిలోల సామర్థ్యం ఉన్న యంత్రాలను కొనుగోలు చేశారు. ఏవైనా యంత్రాలు డిస్పోజబుల్ చేసి కొత్తవి కొనాలంటే ఒక కమిటీ ఏర్పాటు చేయాలి. ఇక్కడ అదేమీ జరగలేదు. పాత యంత్రాలకు ఎలాంటి ధర లేకుండానే సదరు సంస్థకు అప్పగించినట్టు సమాచారం. ఇవేకాకుండా పలు పరికరాలను ఎలాంటి నిబంధనలూ పాటించకుండా కొనుగోలు చేసినట్టు అధికారులు గుర్తించారు. ఇలా మొత్తం దాదాపు రూ.5 కోట్లకు పైగా నిధులకు సంబంధించి అక్రమాలు జరిగినట్టు ఆస్పత్రి వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సర్కార్ విచారణకు ఆదేశించడంతో ఆ అధికారితోపాటు ఆయనకు సహకరించిన మరికొందరు డైలమాలో పడ్డారు. విచారణలో అక్రమాలు జరిగినట్టు తేలితే సదరు బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆస్పత్రి వర్గాల్లో గుసగుస వినిపిస్తోంది.

## గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేసింది



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన ఆ పార్టీ ..అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గిగ్ వర్కర్లకు అండగా ఉంటామన్న కేటీఆర్%ౄ% వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని వారికి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు గిగ్ వర్కర్ల కసోం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ కోరారు. గిగ్ వర్కర్ల హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.

రైతు ద్రోహి కాంగ్రెస్.. ప్రజా ద్రోహి బీజేపీ

రైతు ద్రోహి కాంగ్రెస్.. ప్రజా ద్రోహి బీజేపీ అని కేటీఆర్ విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కరీంనగర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ యూరియా అడిగితే రైతులపై రేవంత్ సర్కార్ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తోందనీ, జీఎస్టీ పేరుతో ఎనిమిదేండ్లలో బీజేపీ రూ.15 లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తుంటే, కేంద్రంలోని బీజేపీ సర్కార్ సామాన్యుడి నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ అమలు చేయలేదని కేటీఆర్ విమర్శించారు.

## ఓజీ సినిమా టిక్కెట్ రేట్ల పెంపు నిలిపివేత




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: హీరో పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా బెనిఫిట్‌షో, టిక్కెట్ రేట్ల పెంపునకు హోం శాఖ ఇచ్చిన మెమో అమలును హైకోర్టు నిలిపివేసింది. హోంశాఖ కార్యదర్శి జారీ చేసిన మెమో గతంలో హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌కు వ్యతిరేకమంటూ దాఖలైన పిటిషనల్ బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 24న బెనిఫిట్ షో టిక్కెట్ రూ.800 ధర నిర్ణయించింది. పెంచిన టిక్కెట్ ధరలను అక్టోబర్ 4వరకు అమల్లో ఉండేలా అనుమతిచ్చింది. బి.మల్లేశ్ యాదవ్ సవాల్ చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ బుధవారం విచారించారు. 2021లో ఇచ్చిన జీవో 120కి విరుద్ధంగా మెమో ఉందన్న వాదనను ఆమోదించారు. బెనిఫిట్ షో టిక్కెట్ రేట్ల పెంపును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సినిమాకు ఏ సర్టిఫికెట్ జారీ అయినందున 18 ఏండ్లు నిండిన వారికే సినిమా చూసేందుకు అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సిటీ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు. కౌంటర్లు దాఖలు చేయాలని హోం శాఖ ముఖ్యకార్యదర్శి, నగర పోలీసు కమిషనర్, డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌లకు నోటీసులు ఇచ్చారు. విచారణను 9వ తేదీకి వాయిదా వేశారు.

## మరో మూడ్రోజులు వర్షాలు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచనలు బలంగా ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న ప్రకటించారు. ఈ మేరకు 11 జిల్లాలకు ఆరెంజ్, మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. 25న బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి 26 నాటికి వాయుగుండంగా మారుతుంది. ఈ నెల 27న దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతం మధ్యలో తీరం దాటే అవకాశముంది. మంగళవారం పశ్చిమబెంగాల్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రాంతం నుంచి తెలంగాణ వరకు నెలకొన్న ద్రోణి బుధవారం బలహీనపడింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది.

## ఇంటర్ బోర్డులో ఘనంగా బతుకమ్మ సంబరాలు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఇంటర్ బోర్డు తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఇంటర్మీడియెట్ బోర్డులో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. పలు పాటలకు మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, నాయకులు వంశీకృష్ణ, వసుంధరదేవి, స్వప్న జోషి, సబిత, అరుణ, అవినాశ్, కిరణ్, ప్రసాద్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.



హాజరైన అధికారులు



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇప్పటి వరకు మంజూరైన ఇండ్లు, మార్కౌట్, బేస్‌మెంట్ తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నెల 30 లోపు అనుమతులు పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తిచేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి దశకు సంబంధించిన ఫోటోలను నిబంధనల ప్రకారం సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణంలో భవిష్యత్తులో వరదలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లేక్ ప్రొటెక్షన్ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల భారీ వర్షాల కారణంగా పలు కాలనీల్లో వరదలు సంభవించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. వరదల నియంత్రణలో సర్వే, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణంలో వరదలు సంభవించడానికి గల ప్రధాన కారణాలను గుర్తించి, వాటి నివారణకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు, కాల్వలు, చెరువులు, నదీ వాగుల ప్రవాహ మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే అవసరమైతే మాస్టర్ ప్లాన్ ఆధారంగా సవరణలు చేసి, శాశ్వత రీతిలో వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏడి సర్వే / ల్యాండ్ రికార్డ్స్ ఆర్. సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్లు రాజు, సంతోష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులు, పశువుల కోసం తాగునీరు ఏర్పాటు చేయాలనీ, మరుగుదొడ్ల మరమ్మతులు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలి.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అగ్నిమాపక శాఖ అధికారులు అన్ని జిన్నింగ్ మిల్లులను సందర్శించి అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాలను అందించాలని, సంబంధిత సంస్థలకు తదనుగుణంగా సర్టిఫికెట్ జారీ చేయాలని ఆదేశించారు. స్థానిక రవాణా సంఘాలు CCI గోడౌన్ల నుండి తీసుకున్న రవాణా చర్యలను పరిశీలించాలని, రవాణా శాఖ అధికారులకు ఆదేశించడం జరిగింది, జిన్నింగ్ మిల్లులకు 15 అక్టోబర్ లోగా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ, S.E ని ఆదేశించడం జరిగింది. పత్తి MSP కార్యకలాపాలు సజావుగా సాగేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలను నివారించడానికి జిల్లాలోని అన్ని CCI, జిన్నింగ్ మిల్లుల కేంద్రాల వద్ద తగినంత పోలీసు రక్షణ కల్పించాలి. సీజన్‌కు ముందు అందరు రైతులకు పత్తి కొనుగోలు కేంద్రాలు. స్లాట్ బుకింగ్, టోల్ ఫ్రీ నంబర్, కొనుగోలు కేంద్రాల స్థానాలపై గురించి సమాచారం అందించాలి

# బతుకమ్మ వీడియోలకు ప్రోత్సాహకాలు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో జరుగుతున్న బతుకమ్మ సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు, బతుకమ్మ గ్రూపులు తీసిన వీడియోలను కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌కి పంపితే, అందులో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రోత్సాహకాలు అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు. రెండు నిమిషాల లోపు నిడివి గల హై క్వాలిటీ వీడియోలను ఈ నెల 30లోగా పంపాలని సూచించారు. ఎంపికైన వీడియోలను జిల్లా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్టు చేస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు తమ వీడియోలను వాట్సాప్ నంబర్ 91005 77132 కి పంపాలని కోరారు. వీడియో పంపేటప్పుడు వ్యక్తి పేరు లేదా బతుకమ్మ గ్రూప్, సంఘం పేరు, చిరునామా, మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత అధికారులతో రోడ్ సేఫ్టీ, NCORD మాదక ద్రవ్యాల నిషేధం పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మరియు ఎస్పీ అఖిల్ మహాజన్



హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సమావేశం లో పోలీసు శాఖ, RTA అధికారులు, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్ట్ , dieo, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

"ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించడమే రోడ్డు ప్రమాదాల నివారణకు కీలకం. అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చు. డ్రైవింగ్ చేసే ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి," అని తెలిపారు.

ముఖ్యంగా విద్యాసంస్థల్లో రోడ్ సేఫ్టీ అవగాహన సెషన్లు

హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి వినియోగంపై ప్రచారం , అవగాహన కల్పించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.

డ్రైవింగ్ చేసేటపుడు మద్యం తాగరాదు" అనే నినాదంతో ప్రచార ర్యాలీలు

ట్రాఫిక్ పోలీసులచే చెక్‌పోస్టులు, డ్రంక్ / డ్రైవ్ టెస్టులు చేయాలనీ అన్నారు.

ప్రతీ రోజు రోడ్ల పై జరిగే ప్రమాదాలు అనేక మంది అమూల్యమైన ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని దీనికి ప్రధాన కారణాలు: అవగాహన లోపం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్/సీట్‌బెల్ట్ వాడకపోవడం మొదలైనవనీ అన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో 2023 నుండి 2025 వరకు (ఆగస్టు-2025 వరకు) జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాహనాల వారీ రోడ్డు ప్రమాదాలు

రోడ్డు వారీ ప్రమాదాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు

చిల్కురిలక్ష్మీనగర్ (గణేష్ ఆలయం) నుండి మహాలక్ష్మి వాడ వరకు స్పీడ్ బ్రేకర్లు

,

తిరుమల పెట్రోల్ పంప్ వద్ద స్పీడ్ బ్రేకర్లు, కెసిబి గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద స్పీడ్ బ్రేకర్లు, తదితర చోట్ల ఏర్పాటు చేయాలని తెలిపారు.

జిల్లాలో NCORD కమిటీ సమావేశం మాదకద్రవ్యాల నిర్మూలనపై కఠిన చర్యలు జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం , అక్రమ రవాణా నియంత్రణ కోసం National Narcotics Coordination (NCORD) వ్యవస్థ కింద జిల్లా స్థాయి NCORD కమిటీ సమావేశం లో మాదకద్రవ్యాల సమస్యను సమూలంగా నిర్మూలించేందుకు సంఘటిత కృషి, అవగాహన, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు అవసరం. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, పోలీసులు, ప్రభుత్వ శాఖలు కలిసి పని చేయాలి," అని తెలిపారు. విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. హాట్‌స్పాట్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి. NCORD సమావేశం ద్వారా, జిల్లాలో మాదకద్రవ్యాల పై సమగ్ర వ్యూహంతో ముందుకెళ్లాలని , విద్యార్థుల్లో మార్పులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

# మాలల చైతన్య యాత్ర జెండా ఆవిష్కరణ



అంబేద్కర్ కి పూలమాల వేస్తున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్




జెండా ఆవిష్కరించేస్తున్న మండల అధ్యక్షులు రాజు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జిల్లాలో మొట్టమొదటగా బోథ్ మండల మాల సంఘం అధ్యక్షుడు ఎల్క రాజు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా మాల సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి , కార్యవర్గ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ మాలలంతా ఏకతాటిపై నడవాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలు చాలా నష్టపోయారని తెలిపారు. కావున మన హక్కులు సాధించుకోవాలంటే ఐక్యతతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు. జీవో నెంబర్ 29 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యువకులు చక్కగా చదువుకొని బాబా సాహెబ్ ఆశయాన్ని నిజం చేయాలని కోరారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అందరికీ పిలుపునిచ్చారు. మన దేవుడు అంబేద్కర్ మాత్రమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుల కొప్పుల రమేష్ , ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ ,బోథ్ మండల అధ్యక్షులు ఎల్క రాజుగారు, బోథ్ నాయకులు సురేందర్, ఊషన్న, లక్ష్మణ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న ,వ్యవస్థాపక అధ్యక్షులు దేవన్న ,మాజీ అధ్యక్షులుసూరం భగవాండ్లు అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర మొట్టె కిరణ్ కుమార్ రాళ్ల బండి శంకర్ ,కోశాధికారి గంపల ప్రభాకర్, సీనియర్ నాయకులు స్వామి సంటి రవి ,చిలుక పొచ్చన్న , మాదాసు అర్జున్,మాజీ ప్రధాన కార్యదర్శి దాసరి బాబన్న, బుచ్చిబాబు ,ఏరా సుధీర్, మల్లెల అశోక్, మలపతి సుభాష్ మెట్టు ప్రహ్లాద్,తొగరి ప్రకాష్, అయితే పొచ్చన్న,బోథ్ మండల నాయకులు , బోథ్ గ్రామస్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

# స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హి సేవ.

అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 24: స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమంలో భాగంగా 100 సంవత్సరాల పైబడి అతి పురాతనమైన శ్రీ చెన్నకేశవ స్వామినాథ ఆలయ ప్రాంగణంలో కోనేరును అపరిశుభ్రంగా ఉన్నచో కోనేరులో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అతి పురాతనమైన కోనేరును మన ఊరిలో ఉండడం మన అదృష్టం మనం అపరిశుభ్రం చేయకుండా కాపాడుకొని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపినారు. కోనేరు

లోపల విపరీతంగా నాసు గడ్డి పిచ్చి మొక్కలు పెరిగిపోవటం వలన క్లీనింగ్ చేసి అపరిశుభ్రమైన నీటిని తొలగించి స్వచ్ఛమైన నీరును నింపి బ్లీచింగ్ పౌడర్ చల్లడం అయినది దేవాలయాలకు వచ్చే భక్తులు కోనేరులో పూలు ఇతర వస్తువులు గాని వేసి అపరిశుభ్రం చేయరాదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,టీఎంసీ సోమిడి శివ, ముజీబ్ పాల్గొన్నారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 24 ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం, కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, ఇబ్రహీంపట్నం మండలానికి మంజూరైన 5,10,000 విలువైన 21 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర ఆదాయం నెలకు 4,000 కోట్ల నుండి 18,500 కోట్లకు పెరిగిందని, అవినీతి లేకుండా అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపించామని తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు బి ఆర్ ఎస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు



## రాజురాలో మెరిసిన ఆణిముత్యం.... ఎంబీబీఎస్ సీటు సాధించిన ఏరోళ్ల శ్రీనిధి



అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామానికి చెందిన ఏరోళ్ల ముత్యం (టీచర్ ఎస్ ఏ బయాలజీ) విజయ దంపతుల మూడవ కూతురు ఏరోళ్ల శ్రీనిధి ఎంబీబీఎస్ సీటు కామారెడ్డి మెడికల్ కాలేజీలో సాధించింది. ఈ సీటు నా కుటుంబీకుల సహకారంతో సాధించానని ఆమె వెల్లడించారు. శ్రీనిధి ఎంబిబిఎస్ సీటు సాధించడంతో వారి కుటుంబంలో అందరూ సీట్లు పంచుకున్నారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన శ్రీనిధికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, వారి స్నేహితులు, ఇతరులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. అలాగే మునుముందు అనేక విజయాలు సాధించాలని శ్రీనిధికి శుభాకాంక్షలు తెలిపారు.

## MBBS సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ నెరడిగొండ మండలంలోని బొందిడి గ్రామానికి చెందిన రాథోడ్ ప్రకాష్ కుమారుడు ఇటీవల వెలువడిన ఫలితాల్లో MBBS సీటు సాధించిన సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు. మారుమూల గిరిజన గ్రామం నుంచి MBBS సీటు సాధించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బాగా చదివి డాక్టర్ గా పేదలకు సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ రమేష్, సుభాష్, దేవేందర్ రెడ్డి రాథోడ్ సురేందర్, డా. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు .

## బీఆర్ఎస్ నాయకులు సుధీర్ రెడ్డి పలకరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ సోనాల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు సుధీర్ రెడ్డి ఇటీవల స్కిడ్ అయి చేతికి గాయమైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారిని పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సదానంద్, సురేందర్ యాదవ్, సోమన్న, భీంరావ్ పాటిల్, దివాకర్ రెడ్డి, మెడిచేల్మా ప్రవీణ్, ప్రశాంత్, ఈశ్వర్, బాబులాల్, తదితరులు ఉన్నారు


## మోర్చ బాధ్యతల స్వీకరణని విజయవంతం చెయ్యాలి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో యస్సీ మోర్చ బాధ్యతలు స్వీకరిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరి కాంతి కిరణ్ ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి యస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని కావున బీజేపీ నాయకుల యస్సీ మోర్చా నాయకులు హాజరై బాధ్యతల స్వీకరణ కార్యక్రమాని విజయవంతం చెయ్యాలని యస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట శివాజీ యస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట అజయ్ కుమార్ కోరారు

## విలువైన వస్తువులను ఇంట్లో ఉంచుకోవద్దు: యాదాద్రి సీఐ

ఆలేరు : అమృత్ తెలంగాణ: విలువైన వస్తువులను బంగారం డబ్బులు ఇంట్లో ఉంచుకోవద్దని బ్యాంకుల్లో లాకర్లలో పెట్టి దొంగల బారి నుండి రక్షణ పొందాలని ఆలేరు సీఐ యాలాద్రి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలోని బృందావన కాలనీలో ఇంటి యజమానులోని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ .. బంగారం ధర విపరీతంగా పెరిగిందని దొంగతనాలు అక్కడక్కడ జరుగుతున్నాయి. ముందు జాగ్రత్త మేలని పేర్కొన్నారు.బృందావన్ కాలనీ కూడా జరిగే అవకాశాలు ఉన్నందున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కాలనీ వాసులు అందరూ కలిసి సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకుంటే మంచిదని అభిప్రాయపడ్డారు. కాలనీలో కొత్తవారు తిరిగినప్పుడు ప్రశ్నించాలని అన్నారు. అనుమానం వస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కాల్ చేయాలని చెప్పారు. దసరా పండుగ రావడంతో ఇండ్లకు తాళాలు వేసి ఇతర గ్రామాలకు వెళ్లడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉంది. ఇంట్లో ఎప్పుడూ ఒకరు ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కలిసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి



కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి

అదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా మర్యాదపూర్వకంగా కలిసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించి, మన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి గురించి చర్చించనైనది , ఈ మధ్యనే తిరిగి తమ సొంత గూటికి చేరుకున్న కాంగ్రెస్ నేతలు పీ సి సి జనరల్ సెక్రటరీ శ్రీమతి గంద్రత్ సుజాత ఆశన్న, మాజీ డి సి సి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి తో పాటు ఓబీసీ జిల్లా ఛైర్మెన్ (కౌన్సిలర్) అంబకంటి అశోక్ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకట,రాజేశ్వర్, వినోద్ ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు


## మధ్యవర్తిత్వ కేంద్రాలతో ప్రజలకు మేలు



అన్ని కోర్టుల్లో త్వరలో ఏర్పాటు కానున్న మధ్యవర్తిత్వ కేంద్రాలతో గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మెట్ పల్లి కోర్టు నుండి కరీంనగర్ లో మీడియాషన్ ట్రేనింగ్ పూర్తి చేసుకున్న ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లకు వేంపేట గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానం ఏర్పాటు చేసారు. అనంతరం గ్రామ ప్రజల తరపున మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, చట్టపరంగా న్యాయవాదులే మధ్యవర్తిత్వం వహించేలా కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ఇరు పార్టీలకు సమ న్యాయం జరుగడంతో పాటు, ప్రజలకు కోర్టులపై విశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లికొండ శేఖర్ గౌడ్ ,ఇందిరమ్మ కమిటీ నాయకులు అల్లూరి సురేందర్ రెడ్డి, గాజంగి రామస్వామి, నల్ల లకపతి రెడ్డి, చక్రి, శ్రీను, రమేష్, సుకుమార్ రెడ్డి, ఏలేటి ముత్యంరెడ్డి, మ్యాదరి రమేష్, రమేష్ రెడ్డి, ముస్కు శేఖర్, నరేష్ రాజు, మ్యాడాపు శేఖర్, శ్రీనివాస్ గ్రామస్థులు ఉన్నారు.

## స్వచ్ఛ నారి శక్తి పరివార్ అభియాన్





అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 24: స్వచ్ఛ నారి శక్తి పరివార్ అభియాన్ అనే ప్రోగ్రాంన్నీ కమిషనర్ సాయిరాం కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్లో రిబ్బన్ కట్ చేసి ప్రోగ్రాం ని ప్రారంభించడం జరిగింది,ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తూ వారికి సంబంధించిన అనారోగ్య పరిస్థితులను తగ్గట్టు మందులు ఇస్తున్నట్లు తెలిపారు,అంగన్వాడి ఆధ్వర్యం లో బాలింతలకు, పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ వెంకటేష్,స్రవంతి, రాజేశ్వర్, తిరుపతి,లక్ష్మీనారాయణ, వాణి,అంజిత్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్, %ఎఎ% సోమిడి శివ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు విష్ణువర్ధన్,అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్పిఆర్డి మహిళా వికలాంగుల బతకమ్మ ఆట పాట

అమృత్ తెలంగాణ: భువనగిరి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్లో మహిళా వికలాంగుల బతుకమ్మ పాట బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత మాట్లాడుతూ.. అన్ని సక్రమంగా ఉన్న మహిళలు పండుగ జరుపుకుంటే వికలాంగుల మహిళలు వేదన గురవుతున్నారని తెలిపారు. అందుకనే ప్రభుత్వాలు వికలాంగుల మహిళల గురించి వాళ్లకు అన్నిట్లో సౌకర్యం కల్పించి ప్రోత్సహించాలని కోరారు. ఎన్ పి ఆర్ డి మహిళా రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జిల్లా కేంద్రాలలో మహిళా వికలాంగుల ఆధ్వర్యంలో బతుకమ్మ ఆటపాట నిర్వహించి వారిలో ఉత్సాహం నింపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీ ఆర్డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండాపురం మనోహర, ఎన్ పి ఆర్ డి జిల్లా కోకన్వీనర్ బర్ల పార్వతి, మహిళా జిల్లా నాయకురాలు సరిత, జిల్లా మహిళానాయకురాలు కల్లూరు నాగమణి,మాయారాణి,సునీత గోపి పాల్గొన్నారు.

## భైంసాలో బుధవారం - ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 8 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర: ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష: ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## "సంప్రదాయం అవగాహన = కమ్యూనిటీ బతుకమ్మ



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ పోలీసుల వినూత్న కార్యక్రమం: కమ్యూనిటీ బతుకమ్మ - నిర్మల్ పోలీస్ శివంగి టీం ఈ కార్యక్రమంలో పాల్గొనటం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. నిర్మల్ పట్టణంలోని శ్రీ నగర్ కాలనీ లో మరియు నాయుడు వాడ లోని వాసవి కన్యక పరమేశ్వరి మందిరం లో మహిళలతో కలిసి కమ్యూనిటీ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్... నిర్మల్ పోలీసులు బతుకమ్మ పండుగను సంప్రదాయంతో కలిపి అవగాహన సృష్టించే వినూత్న కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో చేరుతుండటంతో, పోలీస్ బృందాలు కమ్యూనిటీ బతుకమ్మల్లో పాల్గొని సైబర్ క్రైమ్, ఫిషింగ్, ఆన్‌లైన్ మోసాలు, గంజా గస్తి మరియు ఇతర నేరాల పై అవగాహన కల్పించారు. నిర్మల్ జిల్లాలో మహిళల శక్తిని ఉపయోగించి, సమాజానికి నేరం, మోసాలు దూరం అయ్యేలా పాటించాల్సిన మౌలిక సందేశం ఇవ్వడం ఈ యొక్క కార్యక్రమ ప్రధాన లక్ష్యం తెలంగాణలోనే అత్యధికంగా మహిళల శాతం ఉన్న జిల్లా మన నిర్మల్ జిల్లా,ఇక్కడి మహిళల్లో సామాజిక చైతన్యం చాలా ఎక్కువగా ఉంటుంది.బతుకమ్మతో మహిళల్లో సమైక్యత పెరగడంతో పాటు సామాజిక స్ఫూర్తిని పెంచుకునేలా ప్రయత్నం చేద్దాం కమ్యూనిటీ బతుకమ్మ ద్వారా సమాజంలో మార్పులు తీసుకువచ్చే ప్రయత్నాన్ని మనందరం మొదలుపెడదాం బతుకమ్మ పేరులోనే మనందరం బాగుండాలనే అర్థం ఉంటుంది. సమాజం బాగుంటేనే మనందరం బాగుంటాం, కనుక సమాజం బాగుండాలంటే ప్రతి ఇంట్లో సోషల్ పోలీసింగ్ వ్యవస్థ ఉండాలి. మన పిల్లలు ఏం చేస్తున్నారో,వారిని ఎలా మంచి మార్గంలో తీసుకెళ్లాలో ప్రతి తల్లిదండ్రులు ఆలోచించాల్సిన సమయం ఇది.ఇటీవల కాలంలో మాదకద్రవ్యాలు మత్తుపదార్థాలు సైబర్ క్రైమ్ లు,ఆన్లైన్ మోసాలు మితిమీరిపోతున్న విషయం అందరికీ తెలిసిందే వీటిని అరికట్టడంలో పోలీసులుగా మా పాత్ర ఎంతుందో ప్రజలుగా అంతకంటే ఎక్కువ చురుకైన పాత్రను మీరంతా పోషించాల్సిన అవసరం ఉంది. కావున సమాజంలో అందరం కలిసి మెలిసి శాంతియుతంగా ఉంటే..ప్రతిరోజు మనకు పండుగే అని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలియజేశారు. కమ్యూనిటీ బతుకమ్మ అంటే సమూహంగా, ఒక పల్లె, ఊరి లేదా నగర ప్రాంతంలోని మహిళలు కలిసి జరుపుకునే బతుకమ్మ పండుగ. ఇది ఒక సామూహిక ఉత్సవంగా జరగడం వలన అందరినీ కలిపే, సంస్కృతిని కాపాడటంతో పాటు, సమైక్యతను పెంచుతుంది. దీనిలో నేరాలు గురించి అవగాహన కల్పించడం వల్ల గృహిణులు పాల్గొనే కార్యక్రమం లో సైబర్ నేరాలు, ట్రాఫిక్, మాదక ద్రవ్యాలు గురించి వారికి తెలియజేయడం ద్వారా ఒక కుటుంబవే జాగృతం అవుతుంది.కమ్యూనిటీ బతుకమ్మ ఉద్దేశం కూడా అదే అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎం.కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐ లు సంజీవ్, మహిళా ఎస్ఐ శ్రావణి మరియు పోలీసు అధికారులు, శివంగి టీం, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో లిదుర్గాదేవి దర్శించుకున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



: కుటుంబ సభ్యులతో దుర్గామాతను దర్శించుకున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ దేవీ నవరాత్రులను పురస్కరించుకుని మావల లోని వైష్ణవి గ్రీన్ వ్యాలీ లోని త్రిశక్తి దుర్గామాత ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. మూడవ రోజు చంద్రఘంట దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా వేద పండితులు అమ్మవారికి సుప్రభాతం మొదలుకుని అభిషేకం, అలంకరణ, పంచసూక్త పారాయణం శ్రీచండీ సప్తశతీహవనము, నవగ్రహ, రుద్రహెూమం, మాధ్యాహ్నిక పూజ, చతుషష్టోపచార పూజ, హారతి మంత్ర పుష్పం, చతుర్వేదస్వస్తి, వేద పారాయణం, లలిత సహస్రనామా పారాయణం, చతుర్వేదస్వస్తి, హారతి మంత్ర పుష్పం, భగవద్గీత పారాయణం వంటి పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కాలనీ వాసుల ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డి అమ్మవారి కండువాతో సన్మానించడం జరిగింది. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండి, పంటలు సమృద్ధిగా పండి ప్రతీ ఒక్కరిని చల్లగా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## జగిత్యాలలో ఉచిత క్యాన్సర్ శిబిరం



జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 24: మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. క్యాన్సర్, స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం పరీక్షల సరళిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ పాల్గొన్నారు.

# ఉప్పునుంతల ఆరోగ్య కేంద్రంలో ప్యూరిఫైడ్ ప్రారంభం



ఉప్పునుంతలఅమృత్ తెలంగాణ: ఉప్పునుంతల మండలంలో స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ బుధవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆస్పత్రికి వచ్చే రోగులు, సిబ్బందికి ఎల్లప్పుడూ శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే, ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఆధునాతన సదుపాయాలు అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. త్వరలోనే అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు. సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నర్సింహారావు, మామిళ్ళపల్లి ఆలయ చైర్మన్ నరసింహారావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న, డాక్టర్ శివలీల, నర్సింగ్ ఆఫీసర్లు ఉఫాత్, నిర్మల, ఫార్మసీ ఆఫీసర్ కుమారాచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధితో ఆర్థిక భరోసా..



వెల్దండ :అమృత్ తెలంగాణ: పేద ప్రజలకు సీఎం సహాయనిది ఆర్థిక భరోసా కల్పిస్తుందని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశవల్ల కృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దాపూర్ పంచాయితీ తుంకిబండ తండాకు చెందిన వ్యర్యావత్ రాములు నాయక్ పేరిట మంజూరైన రూ.24 వేల సీఎం సహాయ మీరు చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామపంచాయతీకి చెందిన పలువురికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో లక్ష్మారెడ్డి, ల ఆంజనేయులు, శ్రీను, సేవ్య నాయక్, ప్రవీణ్ నాయక్, రవినాయక్, బాలునాయక్, రమేష్ నాయక్, హర్యానాయక్,దేవ్ సింగ్, కేశ్యనాయక్, కాటిక రాములు, బాలయ్య, మాద్గుల వెంకటయ్య, శివ ధనుసు, హరిలాల్ నాయక్, తిరుపతినాయక్, సుధాకర్, వెంకటేష్, అనిల్ కుమార్, అజార్,విజయ్,జగన్,శివ,ప్రకాష్, ప్రశాంత్, చింటూ,తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య కాలనీలో పర్యటించిన సీపీఐ(ఎం) నాయకులు



కంఠేశ్వర్ అమృత్ తెలంగాణ: స్థానిక సమస్యలపై సర్వేలో భాగంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీలో నాయకులు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. గత 17 సంవత్సరాలుగా రాజకీయ నాయకులు ప్రజలకు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే విరివిగా హామీలిస్తారని, కానీ ఎన్నికలు ముగిసాక వాటిని మర్చిపోతారని అన్నారు. పేద ప్రజలను మభ్య పెడుతూ.. ఇండ్లు నిర్మిస్తామని చెప్పి ఓట్లు దండుకున్నారే తప్ప వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆచరణ పెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అధికారులు, నాయకులు మారుతున్నారే తప్ప వారి సమస్యలు పరిష్కారం కావట్లేదని ఆమె ఆవేదన చెందారు. ఇప్పటికైనా స్థానిక సుందరయ్య కాలనీ సమస్యలను పరిష్కరించకపోతే రేపు రానున్న రోజుల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు హైమద్, భీమశంకర్, జలేక నరసమ్మ, రహిమ, వరలక్ష్మి, గంగాధర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం పి హెచ్ సి లో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 24 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పి హెచ్ సి లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు ప్రజలకు వివిధ రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తూ వారికి సంబంధించిన అనారోగ్య సమస్యలకు తగ్గట్టు మందులు ఇస్తున్నట్లు తెలిపారు వైద్య శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ ,డాక్టర్ మాధవి గైనకాలజిస్ట్ డాక్టర్ సోనీ ,సుప్రియ ,పీడియాట్రిక్ ,డాక్టర్ డింపుల్ సైకాలజిస్ట్ ,డాక్టర్ సోమేశ్వర్ ,జనరల్ మెడిసిన్ డాక్టర్ విజయభాస్కర్ సిహెచ్ఓ , సుల్తానా, హేమలత ,కృపాకర్ ,రాజేందర్ అంగన్వాడి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆలేరు నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం..


యాదగిరిగుట్ట : అమృత్ తెలంగాణ: ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం కాచారం, బుధవారం గ్రామ చెరువు నిండి అలుగు పారుతుండడం తో బీర్ల అయిలయ్య గ్రామస్తులు రైతులతో కలిసి పసుపు కుంకుమ వేసి, హారతి ఇచ్చి, పువ్వులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడ్ల రామ్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురిసి గొలుసుకట్టు చెరువులు నిండుతూ ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్




మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హెూల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?



దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హెూప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్ట పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్ సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..



కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు




# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టంట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com